క్లుప్తంగా

రేపు మార్కెట్ యార్డు పాలకవర్గ సమావేశం

గుడివాడరూరల్: గుడివాడ మార్కెట్‌యార్డ్ నూతన పాలకవర్గ సమావేశం ఈనెల 9వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు మార్కెట్ యార్డ్ సెక్రటరీ భాస్కరరావు తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ నూతన పాలకవర్గ కమిటీ తొలి సమావేశం సోమవారం ఉదయం మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ముఖ్య అతిథిగా పాల్గొంటారని, మార్కెట్‌యార్డ్ కమిటీ పాలకవర్గ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం

తోట్లవల్లూరు: ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఉయ్యూరు ట్రాన్స్‌కో డీఈఈ డి.కృష్ణానాయక్ తెలియజేశారు. 220 కేవీ గుణదల నుంచి వీటీపీఎస్ మధ్య విద్యుత్ లైన్ల ఆధునికీకరణలో భాగంగా తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, పాములలంక, పెనమకూరు, దేవరపల్లి, యాకమూరు సబ్‌స్టేషన్ల పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కృష్ణానాయక్ తెలిపారు.

భారీ అన్నసమారాధన

గుడివాడటౌన్: స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి మినీ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని శనివారం భారీ అన్నసమారాధన జరిపారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను సమారాధనను ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు నరేంద్రప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

బాలికలు అప్రమత్తంగా ఉండాలి



గుడివాడటౌన్: కౌమారదశలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఫాదర్ బియాంకి హైస్కూల్‌లో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి, న్యాయవాదులు ఎండీ రఫీ, ప్రమీల, సౌదామణి, విమల, సీహెచ్ కుటుంబరావు, యామినీదేవి, కోర్టు సిబ్బంది ఎండీ మౌలాలి, విద్యార్థులు పాల్గొన్నారు.

150 మందికి ఆరోగ్య పరీక్షలు

తోట్లవల్లూరు: రోటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు తెలియజేశారు. స్థానిక కేసీపీ ప్రాంతీయ కార్యాలయంలో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. డాక్టర్ డి.రవికుమార్, డాక్టర్ అనిత 150 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. రోటరీ కార్యదర్శి సీహెచ్ నాగసుబ్రహ్మణ్యం, కేసీపీ డెప్యూటీ మేనేజర్ రామకోటిరెడ్డి, మాజీ బ్యాంకు అధ్యక్షుడు పెద్దు పాపారావు, రైతు ప్రముఖులు గుత్తా రామకృష్ణ, అక్కినేని శ్రీరాములు, ప్రసాదరావు, కేసీపీ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణంలో వైఫల్యం టీడీపీదే

గుడివాడటౌన్: స్థానిక గుల్జార్‌చౌక్ మజీద్ ప్రాంగణంలో షాదీఖానా ఏర్పాటు పనులను అడ్డుకున్నది టీడీపీ నాయకులేనని గుల్జార్‌చౌక్ మజీద్ అధ్యక్షుడు ఎండీ గౌస్ మొహుద్దీన్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పాలన ఉన్నప్పుడు షాదీఖానా ఏర్పాటు చెయ్యాలని ముస్లింలు అప్పటి ప్రభుత్వానికి విన్నవిస్తే ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ఇక కొత్తగా నిర్మించిన షాపులు హద్దుల నిర్ణయం విషయంలో కూడా టీడీపీ నాయకులే వివాదాలు సృష్టించి ఇప్పటికీ వాటిని ఎవరికీ ఇవ్వకుండా ఏళ్ల తరబడి ఖాళీగా ఉంచారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) షాదీఖానా నిర్మాణానికి ఎంపీ బాలశౌరి వద్ద నుంచి రూ.2 కోట్లు నిధులు ఇప్పిస్తామన్నా పాలకవర్గం ఏర్పాటులో టీడీపీ ముస్లిం నాయకులు లుకలుకలు సృష్టిస్తున్నారన్నారు.



ప్రజల ముంగిటకే కార్పొరేట్ వైద్య సేవలు

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- వైద్య శిబిరానికి విశేష స్పందన



తాడంకిలో ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, వైద్యాధికారులు



ఐలూరులో శిబిరం పరిశీలిస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ స్వర్ణలత

పమిడిముక్కల: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ముంగిటకే కార్పొరేట్ వైద్య సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులకు విశేష స్పందన లభిస్తోందన్నారు. తాడంకి హైస్కూల్‌లో శనివారం జరిగిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అనిల్ కుమార్ సందర్శించారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన జనరల్, గైనిక్, ఈఎన్‌టీ, రక్త పరీక్షల వార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించి, అంగన్‌వాడీ కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి, టోకెన్లు అందజేసి, వైద్య శిబిరంలో పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. అవసరమని గుర్తించిన వారికి ఆరోగ్యశ్రీలో ఉచితంగా చికిత్స అందుతుందన్నారు. అనంతరం గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఓటీఎస్ పట్టాలు అందజేశారు. అర్హులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఇంటింటికీ డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు.

వైద్యశిబిరంలో 560 మంది రోగులకు పరీక్షలు

జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి ప్రారంభించారు. వైద్య శిబిరంలో 560 మంది రోగులను వైద్యులు మమత, బాలాజీ, సైరా కటూన్ పరీక్షించి మందులు అందజేశారు. ఉయ్యూరు ఆర్డీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ విఠల్‌పాల్, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి సునీత, హెల్త్ సూపర్‌వైజర్ బి.వెంకటేశ్వరరావు శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేరుగ లక్ష్మి, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొర్రా చినబాబు, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, మారపాక మహేష్, కోడెబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూషణగుళ్లలో జగనన్న సురక్ష శిబిరం

భూషణగుళ్ల(పెదపారుపూడి) : పేదలకు మెరుగైన వైద్యం అందించటానికే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని ఎంపీపీ గోగం సురేష్ తెలిపారు. మండలంలోని భూషణగుళ్లలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ వి.నాగభూషణం, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, సర్పంచ్‌లు జువ్వనపూడి రాజు, గోళ్ళ సోమేశ్వరరావు, పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చేబ్రోలు సుజాత, పార్టీ జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, పంచాయతీ కార్యదర్శి చైతన్యశ్రీనివాస్, వీఆర్వో భగవంతరావు పాల్గొన్నారు.



భూషణగుళ్లలో మందులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ గోగం సురేష్

సంపూర్ణ ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

తోట్లవల్లూరు: ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి తెలియజేశారు. మండలంలోని ఐలూరు ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయి ప్రసన్న ఆధ్వర్యంలోని వైద్యబృందం 564 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసింది. బీపీ, షుగర్, ఈసీజీ, కళ్లు పరీక్షలను నిర్వహించటంతోపాటు వైఎస్సార్ కంటి వెలుగు కింద 170 మందికి కంటి పరీక్షలను ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఐలూరు, గురివిందపల్లి సర్పంచ్‌లు పిరాటి సుజాత, ఉమ్మడిశెట్టి ఉదయభాస్కర్, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ లతీఫ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సాయిలక్ష్మి, సీహెచ్‌ఓ కోటేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఈఓలు, ఎంపీహెచ్ఎస్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

–పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్‌కుమార్

పసుమర్రు(పామర్రు): ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పామర్రు శాసన సభ్యుడు కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని పసుమర్రు సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరం నిర్వహించి అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు,రత్నకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

– వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి జంపాన పూర్ణిమ



తాడంకిలో జంపాన పూర్ణిమను సత్కరిస్తున్న జెడ్పీటీసీ రమణకుమారి, సర్పంచ్ ధనలక్ష్మి

పమిడిముక్కల: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య రంగంలో సీఎం జగనన్న విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి జంపాన పూర్ణిమ అన్నారు. మండలంలోని తాడంకి గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందన సభ జరిపి ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్ణిమ మాట్లాడుతూ వైద్య రంగంలో తీసుకొచ్చిన నూతన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. నాడు–నేడు కింద ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన, 17 కొత్త వైద్య శాలల ఏర్పాటు, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను సీఎం జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష కింద వైద్య శిబిరాలు నిర్వహించి స్పెషలిస్ట్ వైద్య సేవల కల్పన అభినందనీయమన్నారు. వైద్య రంగంలో తీసుకొచ్చిన మార్పులను ప్రజలకు వివరించి, రాష్ట్రంలో వైద్య విభాగం పటిష్టతకు కృషిచేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కూచిపూడి శ్రీలక్ష్మి, మేరుగ లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షులు బొర్రా చినబాబు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, యేనుగ మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు కార్పొరేట్ వైద్యం

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



పెదసనగల్లులో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

పెదసనగల్లు(మొవ్వ): కార్పొరేట్ హాస్పిటల్ వైద్యాన్ని గ్రామాలకు తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం పెదసనగల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన విచ్చేసి శిబిరాన్ని పరిశీలించారు. వైద్యులు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేల విలువ చేసే ఈసీజీ, ఆప్తామాలజీ లాంటి అనేక పరీక్షలను ఉచితంగా పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష ద్వారా గ్రామంలో విడుదలైన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించి 10 మంది రైతులకు పుస్తకాలను అందజేశారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కైతేపల్లి అన్నామణి ప్రారంభించగా డాక్టర్ సీహెచ్ రాజేశ్వరి, డాక్టర్ ఎ.సాయి కిరణ్, డాక్టర్ విజయశ్రీ, డాక్టర్ ఉమామహేష్ శిబిరానికి విచ్చేసిన 675 మంది గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి రాఘవరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు చిమటా రాఘవేంద్రరావు, ఆర్.మురళి, మండల ప్రత్యేక అధికారి డి.విజయవర్ధనరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి సుధ, పంచాయతీ కార్యదర్శి భార్గవి పర్యవేక్షించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సీహెచ్‌వోలు సహకరించారు.

పేదలందరికీ ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయం



ఆచవరంలో వైద్య శిబిరం వద్ద దివ్యాంగుడి సమస్యను వింటున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: పేద ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. ఆచవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురెళ్ల బేబీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ కట్టా నాగరాజు, ఎంపీటీసీ బుర్ల నాగరాజు, శ్యామలాంబపురం సర్పంచ్ సంకు కోటేశ్వరరావు, తహసీల్దారు మురళీకృష్ణ, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, ఎంఈవో రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు, బోడావుల అప్పయ్య, ఉలిసి సత్యనారాయణ, బుర్ల పోతురాజు, సన్నిధి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ పద్మావతి

గుడివాడటౌన్(నందివాడ): రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిష్ణాతులైన వైద్యులను ఈ శిబిరంలో అందుబాటులో ఉంచామన్నారు. మీ గ్రామంలోనే సేవలు అందుబాటులోకి తెస్తున్న నేపథ్యంలో ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. శిబిరంలో మహిళలు 172, పురుషులు 171, చిన్నారులు 30 మంది మొత్తం 373 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎంపీటీసీ వెన్న ప్రభావతి, గ్రామ సర్పంచ్ ఎస్.రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, వైద్యులు ఎం.జీవన్ కుమార్, ఎం.సంఘమిత్ర, శివనాగిరెడ్డి, పావనిశ్రీ, కార్తీక్, సంజీవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల నాగరాజు, వెన్నా లాజరు పాల్గొన్నారు.

ఎస్ఐ భర్త మృతిపై విచారణ

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ సబ్ ఇన్‌స్పెక్టర్ శిరీష భర్త అశోక్ మృతిపై పోలీసులు శనివారం విచారణ నిర్వహించారు. అశోక్ గత నెలలో ఆత్మహత్యకు పాల్పడిన విషయం పాఠకులకు విదితమే. గుడివాడ వన్‌టౌన్ సీఐ శ్రీనివాస్, రూరల్ సీఐ ఏసుబాబు ఆధ్వర్యంలో శనివారం నందివాడలో గతంలో శిరీష అద్దెకున్న ఇంటి యజమానిని, పరిసర ప్రాంత వాసులను విచారణ చేశారు.

రేపు హుండీ కానుకల లెక్కింపు

గుడివాడటౌన్: స్థానిక మెయిన్‌రోడ్‌లో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం హుండీ కానుకల లెక్కింపు సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈ లెక్కింపు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

సామాజిక భద్రత పథకాలు పేదలకు వరం



నామినీకి చెక్ అందజేస్తున్న జోనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం

మండవల్లి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రత పథకాలు పేదలకు వరం అని ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ వీవీఆర్‌కే సుబ్రహ్మణ్యం అన్నారు. మండవల్లిలోని కల్యాణ మండపంలో స్థానిక ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. కొర్లపాడులో రెండు బీమా పథకాల్లో చేరిన కూరెళ్ల శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా, అతని భార్యకు రూ.4 లక్షల నమూనా చెక్కును జోనల్ మేనేజర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పీఎం మోదీ సామాజిక భద్రత పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పీఎం జీవన జ్యోతి బీమా యోజన పథకంలో ఏడాదికి రూ.336 చెల్లిస్తే రూ.2 లక్షల బీమా కుటుంబానికి అందుతుందని తెలిపారు. ఏవిధమైన పింఛన్లు పొందని వారి కోసం అటల్ పింఛన్ యోజన ప్రవేశపెట్టారని అన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ టి.సురేంద్ర జయవర్ధన్, ఇండియన్ బ్యాంకు మేనేజర్ బి.దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, సర్పంచ్ మెండా ఝాన్సీ, మాజీ సర్పంచ్ జి.తమ్మిస్వామి, మెండా సురేష్, ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, బ్యాంకు మిత్రలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ముదినేపల్లిరూరల్: వరిసాగులో ప్రకృతి వ్యవసాయం ద్వారా తెగుళ్లు, పురుగుల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని బొమ్మినంపాడులో శనివారం నిర్వహించారు. నియోజకవర్గ డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో వరిసాగులో వచ్చే కాండం తొలుచు పురుగు నివారణకు సంబంధించి ఆగ్నేయాస్త్రం తయారు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నారాయణ, ఐసీఆర్పీలు అనూష, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

నేడు మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

ముదినేపల్లి రూరల్: ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో వలంటీర్లకు కేటాయించిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన కల్పిస్తారన్నారు. స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. శిక్షణ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు పాల్గొనాలని కోరారు.

జిల్లా స్థాయి జట్టుకు విద్యార్థుల ఎంపిక



పామర్రు జెడ్పీ హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులతో హెచ్‌ఎం ఇందిరారాణి

పామర్రు: నియోజకవర్గ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో తమ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక అయ్యారని అసీసీ హెచ్‌ఎం సిస్టర్ వలసా సెబాస్టియన్ తెలిపారు. స్థానిక హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను, పీఈటీ ఎం.గ్లాడిసన్‌ను శనివారం హెచ్‌ఎం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అండర్–14 బాలికల షటిల్ పోటీలలో కె.సృజన, ఆర్.హరిణి, తరుణ సాయి, త్రోబాల్‌లో ఎం.శాయి ట్రగ్నేష్, కె.సంజయ్‌బాబు, అండర్–17 విభాగం త్రోబాల్‌లో అభిషిక్త్, షటిల్‌లో షమీర్ ఎంపిక అయ్యారన్నారు.

పామర్రు జెడ్పీ హైస్కూల్‌లో...

షటిల్ బ్యాడ్మింటన్‌లో అండర్–17 బాలుర విభాగంలో నిఖిల్, అండర్–14లో శేఖర్ జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైనట్లు పామర్రు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఇందిరా రాణి తెలిపారు. విజేతలైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీలు జి.మురళీ, రవి కిషోర్‌లను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్వే ట్రాక్ ఆధునికీకరణ



గుడివాడటౌన్: కోట్లాది రూపాయలు వెచ్చించి నిడదవోలు – విజయవాడ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు పూర్తయిన అనంతరం ట్రాక్ ఆధునికీకరణ పనులు ప్రారంభించినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ మేనేజర్ ఎస్.వరుణ్‌బాబు తెలిపారు. విజయవాడ గుడివాడ మధ్య రైల్వే ట్రాక్ ఆధునికీకరణ పనులలో భాగంగా శనివారం అధునాతన యంత్రాలతో కాంక్రీట్ స్లీపర్ ఏర్పాటు పనులు నిర్వహించారు. దీనివలన ట్రాక్ బలం పెరుగుతుందని, తద్వారా రైలు వేగం పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే విజయవాడ – గుడివాడ, గుడివాడ – మచిలీపట్నం, గుడివాడ – భీమవరం ట్రాక్ డబ్లింగ్ పనులు పూర్తయి ఏడాది దాటిన సందర్భంగా ట్రాక్‌ను ధృడపర్చడం వలన రైలు మరింత వేగంగా వెళుతుందన్నారు. తద్వారా విజయవాడ – గుడివాడ మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని, ప్రయాణికులకు ఇది ఎంతో మేలు చేస్తుందన్నారు.

మానవతావాది శ్రీ వైష్ణవికి సన్మానం



శ్రీవైష్ణవిని సన్మానిస్తున్న మానవత సభ్యులు

పామర్రు: పామర్రు మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో అమరావతి బ్రాండ్ అంబాసిడర్, చిన్న వయస్సులోనే దాన గుణశీలి, పేదలపాలిట ఆపద్బాంధవి అయిన శ్రీవైష్ణవిని శనివారం ఘనంగా సన్మానించారు. ఎంబీబీఎస్ మొదటి ఏడాది చదువుతూ, చిన్నవయసులోనే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీవైష్ణవిని ఆమె నివాస గృహంలో మానవత సంస్థ తరపున శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించినట్లు మానవత రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మానవత సభ్యులు ఎస్.త్రివిక్రమరావు, పామర్తి వెంకట నారాయణ, వైఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ వారధి ప్రారంభం

కైకలూరు: నియోజకవర్గంలో కాలిబాట వంతెనల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. వింజరం గ్రామంలో రూ.12 లక్షల నిధులతో నిర్మించిన వైఎస్సార్ వారధిని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ ధర్మరాజుల నాగమణి, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీ జహీర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, ఉపసర్పంచ్ పాము నిర్మల పాల్గొన్నారు.

